ఆమె జీవితంలో
వసంతం పూయించిన
ఆ త్యాగమూర్తి ఎవరు?


# నిశ్శబ్ద యుద్ధం

పక్కి
బాలకృష్ణారావు
కథ

ఆ రోజు ఆదివారం... గడియారం ఏడు గంటలు కొట్టింది. మహాబద్ధకంగా శ్రీధర్ బెడ్‌మీంచి లేచాడు. బయట వరండాలోకొచ్చాడు. పాలవాడు ఇంకా పాలు తీసుకురాలేదు. అయిష్టంగా బ్రెష్‌చేసి... బోసిగా వున్న ఇంట్లో శ్రీమతిలేని కారణాన... ఏమీ తోచటంలేదు. పని కుర్రాడు ఎగ్గొట్టేసినట్లుంది. వరండాలోని పందిరి కిందకొచ్చి దిక్కులు పారించాడు శ్రీధర్. పక్కింటి పెంచలయ్య పైపు పట్టుకొని మొక్కలకు నీళ్ళు చిమ్ముతున్నాడు అటువైపు ముఖం పెట్టుకొని. ఇటువైపు తిరిగితే పిలుద్దామని అక్కడే తచ్చాడుతున్నాడు శ్రీధర్.. ఇంతలో పక్కింటి లీలగారు పెంచలయ్య చేతిలోని పైపు తీసుకొని ఫ్లాస్కు ఇచ్చి పెంచలయ్యను పంపారు. ఫ్లాస్కుతోపాటు ఓ స్లిప్పు... ఆ స్లిప్పులో ఇలా ఉంది ''ఈ రోజు... నాది'' అని. అది చదివి దాన్ని చించి పారేశాడు. ఆమె పరిశీలిస్తోంది. ముభావంగా ఉన్నాడు శ్రీధర్ ''సరేనా?'' అన్నట్లు తలాడించింది. ''లేదన్నట్లు'' తల అడ్డంగా తిప్పాడు శ్రీధర్. లీలగారు కోపంతో నిప్పులు తొక్కి కస్సుమన్నారు. ఎవ్వరూ గమనించలేదు కదా! ఫ్లాస్కుతో లోనికొచ్చి కాఫీ సేవించాడు. రంగోలీ టైం... దగ్గర పడుతోంది. సిగరెట్టు వెలిగించుకొని పేపరు తిరగేసాడు టి.వి. ఎదురుగా కూర్చుని. టీవీలో రంగోలీ... పాత హిట్సాంగ్స్...

ఈ లోగా పెంచలయ్య మెల్లిగా వచ్చి టీవీ గుమ్మం దగ్గర నుండి రంగోలీ చూస్తూ లీనం అయ్యాడు. వాడొచ్చిన పని మరిచాడు

ఇంతలో లీలగారి గావుకేకలు...



''చూడు పెంచలయ్యా! మీ అమ్మగారు రంకెలేస్తున్నారు పోయి... రా'' పంపాడు శ్రీధర్. అయిష్టంగా వెళ్ళాడు. మళ్ళా రెండు నిమిషాల్లో వచ్చి రంగోళీలో చేరిపోయాడు.

''ఏం పెంచలయ్యా! మీ అమ్మగారి చిందులు?''

''ఏం లేద్సార్...'' అంటూ తల

గోక్కుంటూ "అమ్మగారు పెళ్ళికెళ్ళినప్పుడు... మీకు కూరలు, పులుసు... పంపమని ఒక్కొక్కరికి సెప్పారుకదా... ఈ రోజు మాయమ్మగారి వొంతంట... అది మీకు గేపకం సెయ్యమన్నారు..."

"ఎందుకు లేరా? ఈ రోజు నేను మా వోడిచేత వంట చేయించుకుంటానని... మీ యమ్మగారితో చెప్పు"

"అన్నట్లు మరిసిపోనానండి. ఈ సీటి మీ ఎంకటేశ్వర్లు మా యమ్మగారి కిచ్చాడండి. ఆల్ల పిన్నమ్మకు బద్వేలులో సుస్తీ సేసిందంట. మూడ్రోజులు శలవుసీటి రాసి మీకిమ్మన్నాడండి. తమరు విన్న కేంపు కెల్లార్గదండి... మీకి సెప్పమని వాకు సెప్పినాడండి... నేను మర్సిపోయానండి... అందుకండి... మాయమ్మగారి కేకలు... ఇదిగోనండి ఆడి శలవు సీటి" పెంచలయ్య చీటి అందించాడు.

శలవు దరఖాస్తు చూసి శ్రీధర్ నీరుగారిపోయాడు. నీరసం ముంచుకొచ్చింది.

"సరేలే!" చెప్పి పంపాడు.

ఉత్తరం వైపున్న కిటికీ దగ్గర షేవింగ్ మొదలెట్టాడు శ్రీధర్. పక్కింటి దక్షిణవైపున్న కిటికీలో లీలగారు నవ్వుతూ వెక్కిరిస్తోంది... సమాధానం చెప్పకుండా శ్రీధర్ గడ్డం గీసుకోవటంలో నిమగ్నమయ్యాడు. అద్దంలో ఫ్లాష్‌బాక్...

* * *

సరిగ్గా వారంరోజుల క్రితం... 'పోస్ట్' అంటూ విజయవారాయణ ఒక కవరు గిరవాటేసి సైకిల్ మీద వెళ్ళిపోయాడు. కవరు చింపి ఉత్తరం చదువుకుంది శ్రీమతి శైలజా శ్రీధర్. అది వాళ్ళ నాన్నగారి దగ్గర్నుండి వచ్చింది. తన చెల్లెలికి పెళ్ళి నిశ్చయమయింది. పెళ్ళి పనుల నిమిత్తం ఓ నెల్రోజులు ముందుగా వచ్చి పెళ్ళి పనులు అజమాయిషి చేయమని అర్థిస్తూ వ్రాసారు. శ్రీధర్ ప్రాజెక్టులో ఇంజనీరు! అందుకని పదిహేన్రోజులు ముందుగా శైలజ వెళ్ళేందుకు, పెళ్ళికి మాత్రం తను వెళ్ళేందుకు నిర్ణయించుకున్నారు.

కాలనీలో ఇరుగుపొరుగు అమ్మలక్కలకి బ్రాడ్‌కేస్ట్ చేసింది శైలజ. వెనుకనున్న గుమస్తాల భార్యలకు, ఎదురుగా వున్న సూపర్‌వైజర్ల భార్యలకు, పక్కింటి జె.ఇ భార్యకు పేరుపేరున చెప్పి తానులేని సమయాన్ని భర్తీచేస్తూ... తన తోటని... తన శ్రీవారిని కనిపెట్టమని అర్థించింది. రోజు కొకరు కూరా... గట్రా పంపేందుకు ఏర్పాటు చేసింది. వెంకటేశ్వర్లు కూరలు సరిగ్గా వండలేదని. ఆ చిన్న కేంపస్‌లో శైలజ అంటే అందరికీ తలలో నాలుక. అందరూ సరేనంటే సరే అనుకున్నారు.

ప్రయాణం రోజున పక్కింటి లీలగారు దగ్గరుండి శైలజకు ఎంతో సాయం చేసారు. ఉదయం కాఫీ... టిఫిన్... నర్సింహులు హోటల్నుంచి తెప్పించుకోమంది. మధ్యాహ్నం ఎట్లాగూ సైట్లో భోజనమాయె! రాత్రిపూట ఓ పావు బియ్యం వాడు వండిపెడతాడు. పాలు తోడు పెట్టుకోండి. .. పాలు పగం తగ్గించేస్తాను. కేలండర్లో రాసాను. మీరు పెందరాడే పాలు తాగి పడుకోండి... రాత్రిళ్ళు ఎక్కువసేపు మేల్కోవద్దు. తాళాలు జాగ్రత్త! నేను లేవని

వెంకటేశ్వర్లు పని ఎగ్గొట్టేస్తాడు... లీలగారూ! మీరు కొంచెం శ్రమ తీసుకొని... తోటకు నీళ్ళు... పేరిని.. కనిపెట్టండి... మీ పనివాడు మంచివాడు. మిగతావాళ్ళు దొంగలు... కూరలు వేసుకోకండి. గుడ్లు ఫ్రిజ్‌లో ఉంచాను. ఇష్టమయితే ఆమ్లెటు వేసుకోండి...'' అంటూ ఆటు శ్రీధర్‌తోను — ఇటు లీలగారితోను అప్పగింతలుచేసి వెళ్ళిపోయింది. అప్పుడే ఆరురోజులైంది.

''సోమవారంనాడు సుశీలగారు... మంగళవారంనాడు మాలతిగారు... బుధవారంనాడు భవానీగారు... లక్ష్మివారంనాడు లక్ష్మీప్రియగారు... శుక్రవారంనాడు శకుంతలగారు... శనివారంనాడు శారదగారు... ఆదివారంనాడు మన లీలావతిగారు... మీకు కూరాగ్రటా పంపుతారు. ఆ టైం టైబిల్ గోడ మీద రాసాను'' ఇవన్నీ చెవిలో మార్మోగుతూంది... ఫేడౌట్ అయ్యింది.

* * *

గడ్డం శుభ్రంగా గీసుకున్నాక బోరోప్లస్ రాసుకుంటూ కిటికీ వైపు చూసాడు శ్రీధర్. ఆమె సొగసుగా వెక్కిరిస్తోంది... టాటా చెబుతోంది. నిరోషాలా కన్ను గొడుతోంది... శ్రీధర్ కిటికీ తలుపులు మూసాడు.

''ఏవిటీవిడ చేష్టలు?... ఎవ్వరయినా చూస్తే...? వాళ్ళాయన... కనిపించటంలేదే?'' తనలో గొణిగాడు.

స్నానాది కార్యక్రమం ముగించి, టిఫిన్ తెప్పించుకున్నాడు. అప్పుడు టైం తొమ్మిదయిపోయింది. టీవీలో టిప్పుసుల్తాన్ తుప్పురేగ్గొడుతున్నాడు. ఎప్పుడొచ్చాడో పెంచలయ్య కూడా టీవీ చూస్తున్నాడు.

''మీసారు... ఏడిరా? కనుపించటంలేదు?''


''మీకు తెలియదా! మా జె.ఇగారు అయిదరాబాదు నిన్న ఎల్లారండి''

''అదా! సంగతి!!''

''ఇవ్వాళ్ళ ఏమిట్రా వంటలు?''

''ఈ రోజు ఆదివారం కదండి. గౌసు కోడి కోసి ఇచ్చాడండి. ఈ రోజు మీ

# ఎలా?



రచయిత్రి రమణమ్మ పాపాయమ్మ ఆశ్చర్యంగా అడిగింది ''భర్తను లొంగదీసుకోడం ఎలా అనే పుస్తకాన్ని రాసికూడా నీ భర్తకు ఎలా లొంగిపోయావే''

''అదే నాకు అర్థం కావడంలేదే!''

''...!?''

—పి.సునీత (వడ్లమూరు)

భోజనం మాయమ్మగారింట్లో కదండి... పిండి కూడా రుబ్బానండి... గారెలు సేత్తార ంట''

''ఎందుకంత యాతన!''

''ఏమోనండి... మాయమ్మగారి పిచ్చి!''

సరిగ్గా ఒంటిగంటకు బర్నువైన కేరేజీతో వచ్చాడు పెంచలయ్య. ఓ చీటి తెచ్చాడు.

''నా వంటలు మీకు నచ్చాలని కోరుకుంటూ ప్రేమతో పంపిన చిరుకానుకను స్వీకరిస్తారని'' క్రింద సంతకం లేదు. ఆ ఉత్తరం వాడి ముందే చింపేసాడు. భోజనం చేసేవరకు దగ్గరున్నాడు. హెవీ ఫుడ్... కమ్మని భోజనం... గిన్నెలన్నీ శుభ్రంచేసి ''మా యమ్మగారు సమాధానం చీటి తెమ్మన్నారండి'' చెప్పాడు పెంచలయ్య. ఓ స్లిప్పు తీసి ''అభివందనాలు'' అంటూ వ్రాసి పంపాడు శ్రీధర్.

సరిగ్గా నాలుగ్గంటలకు పెంచలయ్య వచ్చి 'స్వీటు—హాటు' పెట్టాడు. ఏలకులు వేసిన జెమినీ — టీ తెచ్చాడు. ఐదుగంటల న్నుండి ఒక్కొక్కరే టీవీ రూంలో చేరిపో తున్నారు. ఆ రోజు టీవీలో 'సీతారామయ్య గారి మనవరాలు'. ఇరుగుపొరుగు పిల్లలు పల్లవి — శారద — ప్రసూన — చంద్రిక — సుజాత — రఘు — హైమ వగైరా వగైరాలు వచ్చారు. సినిమా బలే సరదాగా వుంది. సరిగ్గా ఏడు గంటల పది నిమిషాలకు కరెంటు పోయింది. పిల్లలంతా గోలగోలగా ఎలక్ట్రిసిటీ వాడ్ని తిట్టిన తిట్టు తిట్టకుండా రోడ్డున పడ్డారు. కాలనీ అంతా చీకటిమయ ం. అక్కడక్కడ దీపాలు వెలిగించారు. భోజనం చేసి వస్తామంటూ పిల్లలు ఎవరిళ్లకు వాళ్ళు వెళ్ళిపోయారు. చిన్నదీపం వెలిగించా డు శ్రీధర్. దోమలు ముట్టుముట్టుతున్నా యి. చీకట్లోనే నాలుగు ముద్దలు తినేసి పిల్లలంతా మళ్ళీ పోగయ్యారు. ఇంకా కరెంటు రాలేదు. టైము ఎనిమిదయ్యింది. నిరాశా నిస్పృహలతో పిల్లలు తిట్టుకుంటూ వెళ్ళిపోయారు.

దశమినాటి వెన్నెట్లో కాలనీ ఎంతో అందంగా ఉంది. నైట్‌క్వీన్ పరిమళం మనస్సును మత్తెక్కిస్తోంది. తెల్లని చీర కట్టినట్లుంది లీలగారు. వెన్నెట్లో వెలిగిపోతు న్నారు. తలనిండా మల్లెలు తురుముకొని రతీదేవిని మించిపోయారు. కాలుకాలిన పిల్లి లా వరండాలో పూలమొక్కల మధ్య వన సుందరిని మరిపిస్తున్నారు.

వెన్నెట్లో పెంచలయ్య కేరేజీతో వచ్చా డు.

''లైట్లు వచ్చాక తినండి. నేను అన్నానికి ఇంటికెళ్ళి రాత్రి పడుకోడానికి జె.ఇ.గారిం టికి రావాల్న'' అంటూ వెళ్ళిపోయాడు. టైం తొమ్మిదయ్యింది. ఇళ్ళలోని జనాలం తా రోడ్డు మీదపడ్డారు. అక్కడక్కడా జనాలు తిరుగాడుతున్నారు. ఎంత అందమై న వెన్నెల. ప్రకృతి ఎంతో సుందరంగా వుంది. శ్రీధర్‌కు ఆకలిగా లేదు. కేరేజీలో ని అయిటమ్సు చూసి కొత్తవయితే తినొచ్చని శ్రీధర్ టార్చిలైట్లో కేరేజీ గిన్నెలు విప్పా డు. మొదటి గిన్నెలో చీటి... మడత విప్పాడు. ''పదకొండు గంటల తర్వాత మీకో స్పెషల్ అయిటం... స్వయంగా తినిపిస్తాను... పెరటి తలుపు తీసి ఉంచండి. .. మీ లీల''

బోల్డ్ స్టెప్! శ్రీధర్ మిగతా గిన్నెలు విప్పలేదు. నిశ్చేష్టుడయ్యాడు. ఎంత ధైర్యం! గుండె గొంతులో కొట్లాట.

వీధిలోకొచ్చాడు శ్రీధర్! లీలగారు కనిపించలేదు. పెంచలయ్య వెళ్ళిపోయాడు. వీధంతా నిర్మానుష్యంగా ఉంది. ఎక్కడో దూరంగా ఒక కుక్క మొరుగుతోంది. వెన్నెల చిక్కగా ప్రసరిస్తోంది...

ఇంతలో కరెంటు వచ్చింది. టైం పదిన్నర. పదకొండు గంటలకు లీలగారింట్లో లైట్లారిపోయాయి. పెంచలయ్య వీధి వరండా మీద తిష్టవేసాడు. వీధి గేటుకు తాళంవేసి శ్రీధర్ ఇంట్లోకొచ్చాడు. ఆకలిగా లేదు... ఏదో తన్మయత్వం... కోరి వచ్చిన వనితను మహారుషులే తిరస్కరింపలేకపోయారు. తాను తిరస్కరిస్తే...? పెరటి తలుపుతీసి... పెరట్లోనే వెన్నెట్లో ఆమె కోసం ఎదురుచూసాడు. గదిలోకొచ్చి అశోకా టాల్కం పౌడర్ అద్దుకున్నాడు. ఇంటిమేట్ సెంటు కొంచెం పులుముకున్నాడు. సరిగ్గా పదకొండున్నర... కాలనీ అంతా నిద్రలో ఉంటారు. తెల్లని చీరలో నిలువెత్తు మల్లెచెండులా లీల వచ్చి శ్రీధర్‌ను వాటేసుకుంది. బుసలు కొట్టే త్రాచుపాముల్లా పెనవేసుకున్నారు. ముద్దులతో ఒకర్నొకరు ముంచెత్తుకున్నారు. వెన్నెట్లో మౌనరాగం శృంగార గానమయ్యింది. పోటీపడి కౌగిలించుకున్నారు. ఆమె గాజులు చిట్లాయి. పువ్వులు నలిగాయి. శరీరాలు విడలేకపోతున్నది. నిశ్శబ్ద యుద్ధంలో బలాబలాలు తేల్చుకుంటున్నారు. లీలగారి పెదవులపై గాట్లు... రక్తం పుల్లగాను సుమధురంగానూ ఉంది. ఆమె శరీరం నుండి మరికొళందు శ్రీధర్ నుండి ఇంటిమేటు కలిసి కొత్త వాసనలు వెదజల్లాయి. గాలి స్తంభించిపోయింది. శ్రీధర్ కాళ్ళమీదపడి ''క్షమించమని' ' వేడుకుంది. నిశ్శబ్ద గీతంలో ఎన్నో భాష్యాలు చెప్పుకుంది. నెమ్మదిగా పడగ్గదిలోకి వచ్చారు. ట్యూబ్‌లైటు వెలుగులో ఒకర్నొకరు చూసుకొని సిగ్గుపడ్డారు. ఏటి

## పాశ్చాత్య వాద్యం



వీణ, గోటు వాద్యం ప్రాచీన తంత్రీ నాదాలు. సితార్ పార్శీల ప్రవేశంతో మన దేశంలోకి వచ్చింది. వైలెన్ పూర్తిగా పాశ్చాత్య తంత్రీవాద్యం. ముత్తుస్వామి దీక్షితార్ సోదరుడు బాలుస్వామిదీక్షితార్ దీన్ని 19వ శతాబ్దిలో ప్రవేశపెట్టారు. దక్షిణ భారతంలో ప్రసిద్ధికెక్కిన వాద్యం వైలెన్.

—అచ్యుతుని రాజ్యశ్రీ

ల్ఫ్ మీదున్న శ్రీధర్ — శైలజల జంట ఫోటోను లీల కళ్ళకద్దుకుని, చిన్నగా

"అక్కా! నన్ను దీవించు! జీవితంలో నేనెంతో పోగొట్టుకున్నాను. పిల్లల్లేని గొడ్రాలని లోకం ముద్రవేసింది. కాని అక్కా! నేను సంపూర్ణ స్త్రీని! వారికి హాస్పిటలంటే భయం! కాంప్లెక్స్!! నా తపస్సు ఇన్నాళ్ళకు ఫలించబోతోంది. నాకు వరం ఇవ్వు. కూతురు పుడితే నీ పేరు... కొడుకు పుడితే బావగారి పేరు పెట్టుకుంటాను" అంటూ శ్రీధర్‌ను హత్తుకుంది. ఆ అర్ధరాత్రి దేవతలు కరుణించారు.

రతిమన్మథుల్లా... రాధాకృష్ణుల్లా... ప్రకృతీ పురుషుల్లా ఏకమయ్యారు. మూడు రాత్రులు మూడు క్షణాల్లా దొర్లిపోయాయి. పగటిపూట శత్రువులు... రాత్రిపూట పక్కమీద పిచ్చుకలు!! నిశ్శబ్ద యుద్ధంలో మధురగానం పలికించారు. ఆమె ఆశలు తీరాయి. ఆమె కోరికలు ఫలించాయి. ఆమె పంట పండింది.


* * *

సరిగ్గా పెళ్ళికి ముందు శ్రీధర్ సెలవు తీసుకొని పెళ్ళికి వెళ్ళాడు. పెళ్ళి ఎంతో బాగా జరిగింది. ఇంత హడావిడిలోనూ శైలజ ఏకాంతంగా శ్రీధర్‌ని పిలిచి-

"మీ నిశ్శబ్ద యుద్ధం... ప్రశాంతంగా ముగిసిందా?" అని అడిగేసరికి శ్రీధర్‌కు మతిపోయినట్లయింది.

"ఇదంతా తమరి... డైరెక్షనా? అందుకే గ్రాండ్ సక్సెస్"

శైలజ శ్రీధర్ గుండెలో గువ్వగా ఒదిగిపోయింది. నిశ్శబ్ద యుద్ధం [illegible] రగులుకుంది... అంతంలేనిది.



డిజైన్: స్నేహసుధ (విశాఖపట్నం)